ఘనంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రొద్దుటూరు : ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కేక్‌కట్ చేశారు. స్థానిక వైఎంఆర్ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన పాణ్యం యర్రమునిరెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నిర్వహించారు.

■ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేల రాజారాంరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ వైఎస్ అవినాష్ యువశక్తి అధ్యక్షుడు నల్లం రవిశంకర్ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో పేద విద్యార్థులకు టవల్స్, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దయాన, పాఠశాల సిబ్బంది రాంప్రసాద్, సురేష్, వెంకటసాయి, నరసయ్య పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో.

ప్రొద్దుటూరు క్రైం : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సానపరెడ్డి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే రాచమల్లు భారీ కేక్‌ను కట్ చేశారు. తర్వాత ఆస్పత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో అందరికి ప్రియమైన నాయకుడు ఎంపీ అవినాష్‌రెడ్డి అని అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంతో ఎంపీకి మరింత దగ్గర సంబంధం ఉందని తెలిపారు. ఇక్కడ జరిగే రూ. 1000 కోట్ల అభివృద్ధి పనుల్లో ఎంపీ చొరవ ఎక్కువగా ఉందన్నారు. మళ్లీ ఈ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీని అందించి అవినాష్ రెడ్డిని పార్లమెంట్‌లో ఎంపీగా చూడాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి సుబ్రమణ్యం, ఏపీ బేస్‌బాల్ చైర్మన్ లక్కిరెడ్డి పవన్‌కుమార్‌రెడ్డి, భీమునిపల్లె నాగరాజు, కమాల్ తదితరులు పాల్గొన్నారు.

చాపాడు : మండల పరిధిలోని పల్లవోలు వద్ద ఉన్న కాశినాయన వృద్ధాశ్రమంలో ఆదివారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి 39వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గూడూరు దస్తగిరి ఆధ్వర్యంలో వృద్ధుల నడుమ కేక్ కట్ చేసి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే బద్రిపల్లె గ్రామంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద బద్రిపల్లె దళిత వాడకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బండి పుల్లయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్థానికులకు పంచి పెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలేరో బాషా, మాజీ ఎంపీటీసీ మహేష్ యాదవ్, విశ్వనాథపురం సర్పంచ్ నారాయణరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక సుమిత్రానగర్‌లోని షాలోమ్ అనాథశరణాలయంలోని పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సివిల్‌సప్లెస్సై కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్ రామిరెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు శ్రీనివాసులునాయుడు, మౌలాలి, బిజ్జంరమణ, కుప్పాలశ్రీరాములు, అనిల్, రెడ్డెయ్య, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



బద్వేలులో అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులకు టవల్స్, స్వీట్లు ఇస్తున్న నల్లం రవిశంకర్



వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న దస్తగిరి

క్లుప్తంగా

పాస్టర్లకు సన్మానం



సన్మానం పొందిన పాస్టర్ దంపతులు

మైదుకూరు : బదిలీపై వెళుతున్న పాస్టర్‌ను, కొత్తగా బాధ్యతలు తీసుకున్న పాస్టర్‌ను మైదుకూరులోని శాంతినగర్ సీఎస్ఐ చర్చిలో ఆదివారం సంఘ పెద్దలు సన్మానించారు. శాంతినగర్ సీఎస్ఐ చర్చిలో పాస్టర్‌గా ఆరేళ్లు పనిచేసిన జయరాజు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాయలసీమ డయాసిస్ సహాయ కార్యదర్శిగా ఉన్న వినయ్ పాస్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. వీరిద్దరిని శాంతినగర్ చర్చి సంఘ పెద్దలు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

రక్తదాన శిబిరం

పోరుమామిళ్ల : పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకులు దేశాయి చరణ్‌రెడ్డి పోరుమామిళ్ల వసుంధర కల్యాణ మండపంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బద్వేలు పరిశీలకులు మలికిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, కాశినాయన మండల జడ్పీటీసీ సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్.విశ్వనాథరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మార్కారెడ్డి, అక్కలరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ బాలగురివిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మూడు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీటీసీకి ఎమ్మెల్యే పరామర్శ



ఎంపీటీసీ శ్రీనివాసులరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు : మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన ఎంపీటీసీ గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి శ్రీనివాసులరెడ్డి దంపతులను పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతోపాటు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, పద్మనాభరెడ్డి, హరినాథరెడ్డి, సర్పంచ్ మహబుబ్ షరీఫ్ పరామర్శించారు.

వెన్‌సాయి ఇంపెక్స్ షోరూం ప్రారంభం



షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : స్థానిక కొర్రపాడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వెన్‌సాయి ఇంపెక్స్ షోరూంను ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి (నాని) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, షోరూం ఎండీ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటీరియల్ డిజైన్ ప్రాధాన్యతను శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేలకు వివరించారు.

యాదవ అన్నసత్రం అధ్యక్షుడిగా పెరుగు కృష్ణయ్య



బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలో ఉన్న యాదవ సమాజం అన్నసత్రం నూతన అధ్యక్షుడిగా పెరుగు కృష్ణయ్య యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక సత్రంలోని కల్యాణ మండపంలో పాలకమండలి సమావేశం నిర్వహించారు. సమావేశానికి యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామయ్య హాజరయ్యారు. మైదుకూరుకు చెందిన పెరుగు కృష్ణయ్యయాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, మరి కొంత మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవ అన్నసత్రాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

డీకే చదువుల బాబుకు తెలుగు భాషారత్న పురస్కారం



ప్రొద్దుటూరు : పట్టణానికి చెందిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డీకే చదువుల బాబుకు తెలుగు 'భాషా రత్న పురస్కారం' ప్రదానం చేయనున్నట్లు మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు గానుగపెంట హనుమంతరావు ప్రకటించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా వికాస ఉద్యమం, మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం ఆధ్వర్యంలో కడపలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఈనెల 28న ఈ పురస్కారం అందజేయనున్నారు.

వాసవీమాతకు ముత్యాల పట్టుచీర



ముత్యాల పట్టుచీర, గొడుగు, మకర తోరణ అలంకారాలు తీసుకెళుతున్న మహిళలు

పోరుమామిళ్ల : పట్టణంలోని అమ్మవారిశాలలో కొలువై వాసవీ కన్యకాపరమేశ్వరీదేవికి ఆదివారం ముత్యాల పట్టుచీర అలంకరించారు. ఆర్యవైశ్య యువకులు మూడున్నర లక్షల రూపాయలతో ముత్యాల పట్టుచీర, గొడుగు, మకర తోరణాలు తయారు చేయించారు. ఆదివారం పట్టణంలోని లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారి పట్టుచీరకు పూజలు చేయించి, మహిళలు విడిభాగాలను వెండి పళ్లాలలో పట్టుకుని, అంగరంగ వైభవంగా ఊరేగింపుగా అమ్మవారిశాలకు తీసుకెళ్లారు. ఆర్యవైశ్యసంఘ అధ్యక్షుడు గాజులపల్లె శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాత్రి అమ్మవారికి వేదమంత్రాలతో అర్చకులు అమ్మవారికి అలంకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యులు భారీగా పాల్గొన్నారు.

డ్రైనేజీ, సిమెంట్‌రోడ్డుకు భూమిపూజ

పోరుమామిళ్ల : పట్టణంలోని ఉద్దికట్టవీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిమెంట్‌రోడ్డు నిర్మాణాలకు ఆదివారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం అక్కడే కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు సీఎం బాషా అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగించారన్నారు. తెలుగుదేశం పాలనలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, ఉద్దికట్టవీధి అత్యంత దుర్భరపరిస్థితిలో కొనసాగుతున్నా పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఉద్దికట్టవీధిపై ప్రత్యేక దృష్టి సారించి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు మంజూరుకు కృషి చేయడం జరిగిందన్నారు. రూ.85 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రూ.8 లక్షలతో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేసేందుకు ఈ రోజు భూమి పూజ చేశామన్నారు. ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.10 లక్షలతో కొలిమి వీధి నుంచి సిమెంట్‌రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కడప జిల్లా అభివృద్ధికి కోట్లాదిరూపాయలు విడుదల చేశారని, అందులో బద్వేలు నియోజక వర్గానికి రూ.1400 కోట్లు ఇచ్చారన్నారు. ఒక్కో సచివాలయ పరిధిలో అభివృద్ధికి రూ. 15 కోట్లు ఇచ్చారన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, ఇంతలా అభివృద్ధి చేస్తున్న వైఎస్ జగన్‌ను అందరూ ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ–2 చెన్ను రాజశేఖర్, కోఆప్షన్ మెంబర్ అల్లా, ఎంపీటీసీ ఇస్సాక్, రంగసముద్రం సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవి, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, పార్టీ నాయకులు చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, రాజీవ్‌బాషా, బాలసుబ్బనాయుడు, గిరిప్రణీత్‌రెడ్డి, సాయినారాయణ రెడ్డి, దాదాపీర్, నారాయణ, మాజీ సర్పంచులు భూతప్ప, జేకే, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాణి తిరుమలదేవి డిగ్రీ కాలేజి 2005-08 బ్యాచ్ విద్యార్థులు

ప్రొద్దుటూరు : మండలంలోని లింగాపురం వద్ద ఉన్న రాణి తిరుమలదేవి డిగ్రీ కాలేజి ఓల్డ్ క్యాంపస్‌లో ఆదివారం 2005–08 బ్యాచ్ మ్యాథమ్యాటిక్స్ డిపార్ట్‌మెంట్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కళాశాలలో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుని పంచుకున్నారు. పూర్వ విద్యార్థుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా, డెవలపర్స్‌గా, లాయర్లు, పోలీసు డిపార్ట్‌మెంట్, బ్యాంకు, ప్రభుత్వ ఉద్యోగులుగా, వ్యాపారంలో స్థిరపడిన వారు ఉన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తరుణేందు శేఖర్ మాట్లాడుతూ తన అనుభవంలో ఎంతో మందికి విద్యను అందించినట్లు తెలిపారు. 2005–08 బ్యాచ్ విద్యార్థులు గుర్తుపెట్టుకోదగ్గవారిలో ముందు వరుసలో ఉంటారన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. అధ్యాపకులు మాధవ రెడ్డి, భాస్కర్, శ్రీకాంత్, ఓబులేసు, గంగాధర్‌రెడ్డి, వరలక్ష్మి, భక్త నరసింహ పాల్గొన్నారు.

ధర్మరక్షణలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలి



మాట్లాడుతున్న కళాశాల కరస్పాండెంట్ ఆర్.వి.సాయికృష్ణ

బద్వేలు అర్బన్ : ధర్మరక్షణే దేశరక్షణ అని, ఇలాంటి గొప్ప కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూడా భాగస్వాములు కావాలని ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారకులు లక్ష్మణ్‌జీ, రాచపూడి నాగభూషణం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆర్.వి.సాయిక్రిష్ణలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో నిర్వహించిన హిందూ ఉపాధ్యాయ సమ్మేళనంలో వారు మాట్లాడుతూ భారతదేశానికి సనాతన ధర్మం ప్రాణప్రదమైనదని, ధర్మమే నశించిన నాడు దేశం ఉనికిని కోల్పోతుందన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు అంకయ్య, ఉపాధ్యాయులు వైదేహి, సుబ్బమ్మ, సౌజన్య, చెంచులక్ష్మి, శ్రీధర్‌రెడ్డి, చెన్నకృష్ణ, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర జయప్రదం కోసం బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య

ప్రొద్దుటూరు : సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం ఏఐవైఎఫ్ పట్టణాధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ బస్సు యాత్ర ఈనెల 31న ప్రొద్దుటూరుకు చేరుకుంటుందన్నారు. పుట్టపర్తి సర్కిల్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించే బహిరంగ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గుజ్జుల ఓబులేసు, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడతారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి సుబ్బరాయుడు, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు విక్రమ్, దస్తగిరి, చాంద్‌బాషా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బస్సుయాత్ర జయప్రదం చేయండి

బద్వేలు అర్బన్ : భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) చేపట్టిన బస్సుయాత్ర ఈనెల 30న బద్వేలుకు చేరుకుంటుందని, ఈ యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్, సీపీఐ పట్టణ కార్యదర్శి బాలు, ఏరియా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

రాజుపాళెం : మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామంలో జూదమాడుతున్న ముగ్గురు జూదరులను ఆదివారం పట్టుకున్నట్లు ఎస్ఐ రాజగోపాల్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2230 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

పాఠశాల విద్యను ప్రాంతీయ భాషలోనే బోధించాలి

గోపవరం : ప్రాథమిక స్థాయిలో పాఠశాల విద్యను ప్రాంతీయ భాషలోనే బోధించేలా చర్యలు చేపట్టాలని తెలుగుభాష వికాస ఉద్యమ జిల్లా అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు పేర్కొన్నారు. వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగువెంకటరామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా విద్యా వ్యవస్థలో ఆంగ్లభాష ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికీ ఐక్యరాజ్యసమితి వరకు అంతర్జాతీయ సంస్థలు ప్రాథమిక స్థాయి (5వ తరగతి) వరకు మాతృభాష మాధ్యమంలోనే విద్యాబోధన జరగాలని చెబుతున్నాయన్నారు. తెలుగు మాధ్యమంలో 27 శాతం మంది విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్యారంగాన్ని, ప్రాంతీయ భాషలను పాలకులు అశ్రద్ధ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాష ఇంటి నుంచే ప్రారంభించాలన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని తెలిపారు.

అమృతా నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రొద్దుటూరు : మండలంలోని అమృతా నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక సీపీఎం కార్యాలయంలో మాట్లాడుతూ 2008, 2018లలో పేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చిందని చెప్పారు. ఆ ప్రాంతంలో మౌలిక కల్పించకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై సోమవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాలో లబ్ధిదారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం నాయకులు శేఖర్, భానుమతి పాల్గొన్నారు.

ముడుమాల సచివాలయ కన్వీనర్ మృతి

బ్రహ్మంగారిమఠం : మండలంలోని ముడుమాల పంచాయతీ గ్రామ సచివాలయ కన్వీనర్ బేరి రామసుబ్బారెడ్డి (54) ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. చిన్నయపల్లె గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డి కొన్నేళ్లుగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అనుచరుడిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీపీ వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మేకల రత్నకుమార్ యాదవ్, ముడమాల ఎంపీటీసీ రామగురివిరెడ్డి, సర్పంచ్ పెద్దిరెడ్డి, పలుగురాళ్లపల్లె ఉపసర్పంచ్ బసిరెడ్డి దుగిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి తదితరులు నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేడు ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం

చాపాడు : పల్లవోలు గ్రామ వైఎస్సార్ విలేజ్ క్లినిక్ వద్ద సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం వరకు వైద్య శిబిరం ఉంటుందన్నారు.

ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఏఈ రాజబాబు

ప్రొద్దుటూరు : స్థానిక బాలాజీ క్లాత్ మార్కెట్‌లో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యాలయాన్ని ఆదివారం ఏఈ రాజబాబు ప్రారంభించారు. రాష్ట్ర కన్వీనర్ సోమన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్రపటానికి గడ్డం సురేష్ పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కేవీ సుబ్బయ్య, షామీర్ బాషా, పల్లవోలు రత్నరాజు, మైదుకూరు, చాపాడు, దువ్వూరు మండలాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

సుగుణాల పట్ల ప్రేరణ కల్పించేందుకే పర్వదినాలు



మాట్లాడుతున్న ఆంధ్ర, కర్ణాటక సబ్ జోన్ ఇన్‌చార్జి రాజయోగిని బీకే లీలాదీది

కడప కల్చరల్ : సుగుణాల పట్ల మనిషికి ప్రేరణ కల్పించేందుకే పర్వదినాలు ఉన్నాయని బ్రహ్మకుమారీ అక్కయ్యలు అన్నారు. ఆదివారం స్థానిక ఓం శాంతినగర్‌లోని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయా విశ్వవిద్యాలయం కార్యాలయంలో రక్షాబంధన్, శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ ఆంధ్ర, కర్ణాటక సబ్ జోన్ ఇన్‌చార్జి రాజయోగిని బీకే లీలా దీది ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుని మనసుకు జ్ఞానం, శాంతి, ప్రేమ, సంతోషం, శక్తి కావాల్సి ఉందని, మానవతా విలువల ద్వారా వాటిని సాధించుకోవచ్చని తెలిపారు. ఆంధ్ర, కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇన్‌చార్జి, జిల్లా కో ఆర్డినేటర్ రాజయోగిని బీకే గీతా దీది రక్షాబంధన్ వెనుకగల ఆధ్యాత్మిక రహస్యాన్ని వివరించారు. కార్యక్రమానికి ఆర్టీసీ డీపీటీఓ గోపాల్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే పీడబ్ల్యూఐ వెంకటేశ్వరరావు ప్రత్యేక అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు ఆధ్యాత్మిక గీతాలకు చేసిన నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బ్రహ్మకుమారీ సంస్థకు చెందిన పలు సేవా కేంద్రాల నుంచి 25 మంది బ్రహ్మకుమారీ ఉపాధ్యాయులు, 200 మందికి పైగా బ్రహ్మకుమారీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జర్నలిస్టు జయాకర్ వైద్యానికి సహాయం చేస్తా

ప్రొద్దుటూరు : జర్నలిస్టు జయాకర్ వైద్యానికి తాను పూర్తి ఆర్థిక సహాయం చేస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన జయాకర్‌ను ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు జయాకర్‌కు పెరాలసిస్ లక్షణాలు ఉన్నాయని తెలిపారు. విలువైన మందులు వాడాల్సి ఉంటుందన్నారు. ఎంత డబ్బు అయినా తాను చెల్లిస్తానని, అతను కోలుకునేందుకు వైద్యం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు



ప్రతిభ పోటీలను నిర్వహిస్తున్న ఇస్కాన్ ప్రతినిధులు

మైదుకూరు : శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ప్రొద్దుటూరుకు చెందిన అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు, వారిలో మానసిక వికాసం కలిగి, సత్‌ప్రవర్తనతో మెలిగేందుకు దోహదపడే విధంగా ఈ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు యశ్వంత్, అశోక్, సాక్షాత్ నారాయణ దాసు తెలిపారు. మైదుకూరు జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో మైదుకూరు, జీవీ సత్రం, వనిపెంట ప్రాంతాలకు చెందిన 980 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలో విజేతలకు మొదటి బహుమతి రూ.10వేలు విలువ చేసే గేర్స్ సైకిల్, రూ.5వేలు విలువ చేసే సైకిల్, రూ.5వేలు విలువ చేసే బ్లూటూత్ స్పీకర్‌ను అందజేయనున్నట్లు వివరించారు. సెప్టెంబర్ 7న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా బహుమతులను ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వర్షం.. హర్షం



పచ్చగా ఉన్న మిరప పంట



రాజుపాళెంలో పచ్చగా కళకళలాడుతున్న మినుము పంట



పొలాల్లో నిలిచిన వర్షపు నీరు

మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలకు వర్షం ప్రాణం పోయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్‌లో పత్తి, పసుపు, కంది, అరటి, వరి, మినుము, మిరప, మొక్కజొన్న పంటలను సాగు చేశారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి పంటలు పచ్చగా కళకళలాడుతున్నాయి. వాతావరణం అనుకూలించి చీడపీడలు ఆశించకుంటే మంచి దిగుబడులు వస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

– రాజుపాళెం